

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 24 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 25, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగు!



యేసుక్రీస్తు పుట్టుకలో ఎన్నో కష్టాలు

యూదుల రాజుగా జన్మించాల్సిన యేసుక్రీస్తు పశువుల పాకలో జన్మించారు

ప్రపంచానికి శాశ్వత మార్గదర్శకం యేసుక్రీస్తు జననం

నశించిన దానిని వెదకి రక్షించుటమే క్రీస్తు బోధనల లక్ష్యం

క్రీస్తు జననంలో వందల కోట్లాది మందికి రక్షణ

ప్రపంచమంతా బైబిల్ నిఘంటువును పాటిస్తుంది

మానవ స్వరూపంలో శోధనను జయించిన దైవంశ సంభూతుడు యేసుక్రీస్తు

యేసుక్రీస్తు రోజువారి కూలీగా పని చేసుకొని జీవనం గడిపారు

ధన సంపాదన అనే పదానికి వేల మైళ్ళ దూరంలో జీవించిన యేసు

విశ్వాసానికి నిజ జీవితానికి చాలా వ్యత్యాసంలో జీవిస్తున్న క్రైస్తవ సమాజం

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ ప్రపంచం అత్యంత విశ్వాసంగా జరుపుకునే పండుగలలో ఒకటని డాక్టర్ బరిగెల శివ అన్నారు.ప్రపంచంలోని ప్రధాన దేశాలన్నీ క్రైస్తవ్యాన్ని అనుసరిస్తూ క్రీస్తు బోధనలను స్మరిస్తూ బైబిల్ నిఘంటువు లాంటి జీవ గ్రంథాన్ని అనుకరిస్తున్నారని గర్వపడ్డారు. యేసుక్రీస్తు బోధనలు యేసుక్రీస్తు చేసిన అద్భుతాలు యేసుక్రీస్తు తన్ను తాను రిక్తునిగా చేసుకుని జన్మించిన విధానాం యేసుక్రీస్తు మానవ రూపంలో దైవాంశ సంభూతినిగా నిరూపించుకోవడం లాంటిదని ప్రపంచంలో అద్భుతంగా నిలిచిపోయాయన్నారు.బైబిల్ జీవ గ్రంథంలో యేసుక్రీస్తుకు సంబంధించిన ఎన్నో విషయాలు లిఖించబడనప్పటికీ సరిగ్గా చలికాలంలో(శీతాకాలం)లో జన్మించినట్లుగా చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయన్నారు.ప్రపంచం ఆచరిస్తున్న కాలమానపట్టికలో క్రీస్తు జననంకు వెలకట్టలేని ప్రాధాన్యత సంతరించుకొని ఉందన్నారు.క్రైస్తవుల జీవితాలలో వెలుగును నింపే క్రీస్తు జననం కేవలం క్రైస్తత్వానికి మాత్రమే కాకుండా సర్వలోకానికి రక్షణ కవచాన్ని కల్పించబడినట్లుగా క్రీస్తు జననం ఒక అద్భుతం అన్నారు.క్రీస్తుపూర్వం 2000 సంవత్సరాల క్రితం జన్మించిన యేసుక్రీస్తు లోక పాపాన్ని జయించడానికి నశించిపోయిన దానిని వెదకి రక్షించడానికి మాత్రమే ఈ లోకానికి తన్ను తాను రిక్తునిగా చేసుకొని మానవ రూపంలో

- మిగతా 2లో..

## తెలంగాణలో 12,706 గ్రామ పంచాయతీలకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త


స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద అదనపు నిధుల ప్రకటన

కొడంగల్ / హైద్రాబాద్, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని 12,706 గ్రామ పంచాయతీల అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద అదనపు నిధులు అందించనున్నట్లు ప్రకటించారు. మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామ పంచాయతీలకు రూ.5 లక్షలు చొప్పున నిధులు కేటాయిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇప్పటికే వచ్చే నిధులకు ఇవి అదనమని స్పష్టం చేశారు. నూతన సంవత్సరంలో ఈ నిధులను విడుదల చేస్తామని సీఎం ప్రకటించారు. కొడంగల్ శాసనసభ నియోజకవర్గంలో కొత్తగా ఎన్నికైన

- మిగతా 4లో..



## పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

పిపిపి విధానం దేశవ్యాప్తంగా అమలువుతోంది

విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాల్సిందే

అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ

7

## నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు

రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజనరీ నేత

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్

6



## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే

బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు

వివరాలు 6లో




## మాదాపూర్ సీఐ కృష్ణ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్ డా. బరిగెల శివ

హైదరాబాద్ / మాదాపూర్, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)

మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న కృష్ణ మోహన్‌ను జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డా. బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో చేస్తున్న సేవలను ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. సమాజంలో శాంతి–సౌహార్దాలు నెలకొనడంలో పోలీస్ శాఖ పోషిస్తున్న పాత్ర అనితరసాధ్యమని డా. బరిగెల శివ పేర్కొన్నారు. ఈ భేటీలో పోలీస్–ప్రజల మధ్య విశ్వాసాన్ని మరింత బలపరిచే దిశగా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై ఇరు పక్షాలు విస్తృతంగా అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్

- మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మాదాపూర్ సీఐ కృష్ణ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్ డా. బరిగెల శివ

మొదటి పేజీ తరువాయి

శాఖ పాత్ర, సమాజంలోని వివిధ వర్గాలతో సమీప సంబంధాలు కొనసాగించడం ద్వారా శాంతియుత వాతావరణాన్ని ఎలా మరింత బలోపేతం చేయవచ్చన్న అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా యువతను చట్టబద్ధ జీవన విధానాల వైపు మళ్లించడం, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై కూడా పరస్పరంగా చర్చించుకున్నారు. డా. బరిగెల శివ మాట్లాడుతూ, జై భీమ్ సంస్థలు సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా సంక్షేమం లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. పోలీస్ శాఖతో కలిసి పనిచేస్తూ సమాజంలో చట్ట పరిరక్షణపై అవగాహన పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజా భద్రతకు సంబంధించి అవసరమైన చోట సహకారం అందించేందుకు జై భీమ్ సంస్థలు ఎప్పుడూ ముందుంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణ మోహన్ మాట్లాడుతూ, ప్రజల సహకారం లేకుండా శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యం కాదని అన్నారు. పోలీస్%–%ప్రజల మధ్య నమ్మకం, పరస్పర సహకారం ఉంటేనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమాజ హితానికి పనిచేస్తున్న జై భీమ్ సంస్థల సేవలను ఆయన అభినందించారు. ఈ భేటీ స్నేహపూర్వక, సానుకూల వాతావరణంలో కొనసాగిందని, భవిష్యత్తులో సామాజిక బాధ్యతతో కూడిన సేవా కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు, శాంతి%–%సౌహార్దాలను పెంపొందించే కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహించాలన్న అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం.

# ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్‌లో నూతనంగా ఏర్పడిన హనుమకొండ జిల్లా బాడీ



**హనుమకొండ, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్‌లో నూతనంగా ఏర్పడిన హనుమకొండ జిల్లా బాడీని అధికారికంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి పదవిదారులను అసోసియేషన్ కంపెనీ నాయకత్వం పరిచయం చేసింది. హనుమకొండ జిల్లా రీజినల్ ప్రెసిడెంట్‌గా డి. తారాచంద్ (ఏఈ), రీజినల్ సెక్రటరీగా డి. లక్ష్మణ్ నాయక్ (ఎఫ్ఎం), రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎం. లక్ష్మణ్ (ఏఈ), ఎల్. శశికాంత్ (సబ్ ఇంజనీర్)లను నియమించారు. అలాగే డివిజన్ బాడీ ప్రెసిడెంట్‌గా కె. జంపన్న (ఎల్ఐఎస్ఈసీ), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి. శివ (ఏఎల్ఎం), సభ్యులుగా బి. వెంకన్న (ఏఎల్ఎం), ట్రెజరర్‌గా వి. శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ నూతన జిల్లా బాడీని ఎస్ఈ, ఇంచార్జి డిఈ / టాచ్కు అసోసియేషన్ కంపెనీ ప్రెసిడెంట్ అర్జీ నాయక్, కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరామ్ నాయక్ అధికారికంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు, శాఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా బాడీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పటాన్‌చెరు, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామంలో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రాంగణంలో క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా క్రిస్మస్ అలంకరణలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్. రాజేష్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావం మరియు సేవాభావానికి ప్రతీక అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని విద్యార్థులకు సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు క్రిస్మస్ గీతాలు, నాటికలు, నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ముఖ్యంగా చిన్నారుల ప్రదర్శనలు అందరి మన్ననలు పొందాయి. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలను మరింత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా పాఠశాల యాజమాన్యం అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసింది.

# జగన్‌కు జ్వరం..కార్యక్రమాలు రద్దు

**పులివెందుల,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

వైసిపి అధినేత వైఎస్.జగన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న కారణంగా డాక్టర్ల సూచన మేరకు బుధవారం)కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ మేరకు వైసిపి ఎక్స్ వేదికగా ఈ ప్రకటనను విడుదల చేసింది. పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ ఇడుపులపాయలో ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే, మధ్యాహ్నం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, అనారోగ్యం కారణంగా ఈ కార్యక్రమాలు రద్దయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం పులివెందుల సీఎస్ఐ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొనే అవకాశం ఉంది.

# క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగు

మొదటి పేజీ తరువాయి

జన్మించినట్లుగా క్రైస్తవ ప్రపంచం అత్యంత విశ్వాసం కనపరుస్తుందన్నారు.క్రీస్తు జననంతో ప్రపంచంలో వందలాది కోట్లాదిమంది రక్షణలోనికి వచ్చారన్నారు.క్రీస్తు జననం ప్రపంచంతో పాటు ఇహ పరలోకానికి దైవాంశ సంభూతినిగా క్రైస్తవ ప్రపంచం బలమైన విశ్వాసం కనపరుస్తుందన్నారు.యేసు జననం గుర్తించిన జ్ఞానులు బంగారము సాంబ్రాణి బోలమున లాంటి అత్యంత ఖరీదైన బహుమానాలను సమర్పించారంటే క్రీస్తు జననం ఎంత గొప్పదో ఆనాడే తేలిపోయిందన్నారు.యూదుల రాజుగా జన్మించాల్సిన యేసుక్రీస్తు అత్యంత పేదవానిగా పశువుల పాకలోని పశువుల తొట్టిలో జన్మించడం తన జననం ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని నాడే ప్రపంచానికి చాటి చెప్పబడిందన్నారు.ధనాపేక్షను ఏమాత్రం ఆశింపకుండా ధన సంపాదనకు వేల మైళ్ళ కిలోమీటర్లు జీవించిన యేసుక్రీస్తు జీవితం ప్రపంచానికి ఎంతో ఆదర్శమన్నారు.నిజంగా క్రీస్తును ఆరాధించాలంటే ప్రతి క్రైస్తవ విశ్వాసి క్రీస్తులో జీవించాలి అన్నారు.క్రీస్తు జననంలో ప్రధానమైన అంశం ఆకాశంలో వెలుగైన నక్షత్రం క్రీస్తును సూచించిందన్నారు.నేటి దినాల్లో క్రీస్తు జననాన్ని క్రీస్తు బోధనలను వక్రీకరిస్తూ అవమానపరిచే అబద్ధపు వ్యక్తులు ఎక్కువైపోతున్నారని బాధ వ్యక్తం చేశారు.బంగారు ఆభరణాలు అలంకరించుకొని నూతన వస్తువులు ధరించుకొని వెలుగుల మధ్యన క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఒకింత ఆనందాన్ని పంచగలుగుతున్నప్పటికిని వాటన్నింటికన్నా వ్యక్తులంగా అల్పులంగా సాధారణ విశ్వాసుల లాగా విశ్వాస హృదయాన్ని యేసుక్రీస్తుకు సమర్పిస్తూ నిండు మనసుతో ఆరాధించడం మాత్రమే క్రిస్మస్ అనే సంగతిని ప్రపంచ క్రైస్తవత్వం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రపంచంలోని అన్ని ప్రధాన సంస్థలు బైబిల్ జీవగ్రంథంలోకెళ్లే ఉద్భవించాయని బాహాటంగా చెప్పారు.యేసుక్రీస్తు సర్వ మానవాళి పాపాల నుండి విముక్తిని కల్పించి రక్షించడం కోసం సిలువలో రక్తం కార్చుటకు జన్మించారన్న సంగతిని ప్రపంచ క్రైస్తవులు విశ్వాసం కనపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యేసుక్రీస్తు జననం ప్రపంచాలకు అంతు చిక్కని అత్యంత ఖరీదైన చరిత్ర లాంటిదన్నారు. యేసుక్రీస్తును ప్రకటించాలంటే ధనాపేక్ష ఉండకూడదన్నారు. యేసుక్రీస్తు నిజజీవితము సత్యము మార్గము జీవమును అనుసరించాయని వాటిని ప్రతి క్రైస్తవుడు క్రైస్తవురాలులు అనుసరించాల్సిన బాధ్యత ఉందన్నారు.సిలువను గూర్చిన వార్త నశించిన వారికి వెర్రితనంగాను క్రీస్తును విశ్వసించిన వారికి ఉన్నతమైన శిఖరాలపై వెలుగునిచ్చేదిగా ఉండగలదన్నారు.భూదిగంతపు నివాసులారా నా వైపు చూసి రక్షణ పొందుకొండని యేసుక్రీస్తు బోధించిన బోధనలలో అత్యంత విశ్వాసంతో కూడిన వాక్యమని దానిని క్రైస్తవులు ఎంతవరకు అనుసరిస్తున్నారో దానిని బట్టి అన్యులు గుర్తించి యేసుక్రీస్తునందు విశ్వాసం కనబరిచే విధంగా ఉండాలన్నారు.2025 సంవత్సరంలో భారత దేశవ్యాప్తంగా ఎంతో విలువైన దైవజనులను పోగొట్టుకున్నామని క్రిస్మస్ శుభ సందర్భంగా వారి కుటుంబాలకు దేవుడు ఆత్మీయతతో కూడిన ధైర్యాన్ని ఇవ్వాలని యేసుక్రీస్తును వేడుకుంటున్నానన్నారు.లోక రక్షకుడు జన్మించడం లోకానికి రక్షణ కల్పించబడడం క్రైస్తవ ప్రపంచం యేసుక్రీస్తును విశ్వాసంగా అనుసరించడం ఇహ పరలోకమందు ఎక్కడ కనిపించని మహా అద్భుతమైన ఘట్టం అన్నారు.క్రైస్తవ విశ్వాసులు క్రైస్తవ విశ్వాసానికి నిజ జీవితానికి చాలా వ్యత్యాసమైన జీవనాన్ని గడుపుతూ అదే క్రైస్తవమని భాగ్య ప్రపంచాన్ని నమ్మించే పనిలో నిజమైన క్రైస్తవ విశ్వాసాన్ని పక్కన పెడుతున్నట్లుగా ఇతరులు భావిస్తున్నారని పేర్కొన్నారు.ధనాపేక్ష లేకుండా క్రైస్తవ విశ్వాసులుగా మనల్ని మనం రిక్తులుగా చేసుకొని యేసుక్రీస్తును ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ అని అన్నారు. ఆచారాలను అనుసరిస్తూ క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం కాకుండా నిజమైన విశ్వాసాన్ని కనపరుస్తూ క్రైస్తవ సమాజాన్ని కాపాడుకుంటూ క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు.దేశంలో క్రైస్తవ సమాజంపై విపరీతమైన దాడులు జరుగుతున్నాయని ప్రాణనష్టం ఆస్తి నష్టం క్రైస్తవ నష్టం ఊహించని స్థాయికి చేరిపోయిందని దానిని జయించాలంటే క్రైస్తవ విశ్వాసం పట్టువదలని ప్రార్థనలతో ప్రభుత్వాలను జయించగలగే నిజమైన విశ్వాసాన్ని కనపరచగలగాలని అలాంటప్పుడే క్రైస్తవం కాపాడబడుతూ నిజమైన క్రిస్మస్ దేశానికి ప్రపంచానికి తెలియజేయబడుతుందన్నారు. క్రైస్తత్వాన్ని కాపాడుకుందాం క్రిస్మస్ వేడుకలను జరుపుకుందామంటూ భాగ్య సమాజానికి క్రైస్తవ ప్రపంచానికి తెలిపారు.క్రైస్తవ సమాజాన్ని కాపాడుకోవడం కోసం నిర్వీర్యమైన పోరాటాన్ని కనపరుస్తున్న విశ్వాసులను దైవజనులను జర్నలిస్టులను పోరాటయోధులను అన్ని విధాల ఆదుకుంటూ కాపాడుకోవాల్సిన బాధ్యత ముమ్మాటికి క్రైస్తవ సమాజంపైన్నే ఉందన్నారు.

# క్లైమ్ చేయని ఆర్థిక ఆస్తుల పరిష్కారానికి మూడు నెలల జాతీయ ప్రచారం

### "మీ డబ్బు - మీ హక్కు"



**హనుమకొండ, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

క్లైమ్ చేయని ఆర్థిక ఆస్తుల పరిష్కారానికి భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు 2025 అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు "మీ డబ్బు – మీ హక్కు" అనే ట్యాగ్‌లైన్‌తో దేశవ్యాప్తంగా మూడు నెలల జాతీయ స్థాయి అవగాహనా ప్రచారం కొనసాగుతోంది. ఈ ప్రచారం ద్వారా ప్రజలు తమకు చెందిన క్లైమ్ చేయని ఆర్థిక ఆస్తులను గుర్తించి తిరిగి పొందేందుకు అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రచారంలో భాగంగా బుధవారం హనుమకొండ కలెక్టర్ కాంప్లెక్స్‌లోని ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక అవగాహనా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ హాజరై మాట్లాడారు. క్లైమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, బీమా ఆదాయాలు వంటి ఆర్థిక ఆస్తులకు సంబంధించిన హక్కుదారులు అవసరమైన పత్రాలతో సంబంధిత బ్యాంకులు, బీమా సంస్థలు లేదా ఇతర ఆర్థిక సంస్థలను సంప్రదించి తమ నిధులను తిరిగి పొందాలని ఆయన సూచించారు. ఈ జాతీయ ప్రచారాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ హక్కైన డబ్బును పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ శిబిరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ షేక్ అబ్దుల్ రహీం, ఆర్‌బీఐ ఏజీఎం ఎం.జె. రెహమాన్, ఎస్‌బీఐ ఎస్ఎల్‌బీసీ మేనేజర్ పి. కాళీ ప్రకాష్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హనుమకొండ జన్ను మహేందర్ తదితరులు పాల్గొన్నారు. శిబిరం ద్వారా ప్రజలకు క్లైమ్ చేయని ఆర్థిక ఆస్తులపై స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు, వాటిని ఎలా తిరిగి పొందాలన్న విధివిధానాలను అధికారులు వివరించారు. ఈ అవగాహనా శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# ఖమ్మం జిల్లాలో హృదయవిదారక విషాదం

### జేబులోని పెన్సిల్ గుచ్చుకుని 6 ఏళ్ల బాలుడి దుర్మరణం

**ఖమ్మం, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్‌గూడెం గ్రామంలో చోటుచేసుకున్న విషాద ఘటన అందరినీ కలచివేసింది. గ్రామానికి చెందిన విహార్ (6) అనే చిన్నారి ప్రమాదవశాత్తు మృతి చెందడం హృదయవిదారకంగా మారింది. చిన్నారి మృతితో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. స్థానికుల వివరాల ప్రకారం, విహార్ రోజూ మాదిరిగానే తన జేబులో పెన్సిల్ పెట్టుకుని ఇంటి సమీపంలో స్నేహితులతో ఆడుకుంటున్నాడు. ఆటలో భాగంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో, జేబులో ఉన్న పెన్సిల్ బలంగా అతడి ఛాతిలోకి గుచ్చుకుందని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడి అరుపులు విన్న స్నేహితులు వెంటనే పెద్దలకు సమాచారం అందించగా, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. బాలుడిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, గాయాలు తీవ్రమైన కారణంగా విహార్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ సంఘటన కుటుంబ సభ్యులను తీవ్రంగా కలచివేసింది. చిన్నారి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఆటపాటల వయసులోనే చిన్నారి ఇలా మృతి చెందడం బాధాకరమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లల వద్ద పదునైన వస్తువులు ఉంచకుండా తల్లిదండ్రులు మరింత జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోందని పలువురు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. బాలుడి మృతిపై సహజ మరణంగా కేసు నమోదు చేసి, తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ విభాగంలో ఘనంగా ప్రీ-క్రిస్మస్ వేడుకలు

### విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ సాంబా రెడ్డి (యూఎస్ఏ)




**హన్మకొండ, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ విభాగంలో ప్రీ–క్రిస్మస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యూఎస్ఏ) నుంచి వచ్చిన ప్రఖ్యాత విద్యావేత్త ప్రొఫెసర్ సాంబా రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫార్మసీ విభాగ డీన్ డాక్టర్ గాదే సమ్మయ్య మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, కృతజ్ఞత, ఐక్యత, క్షమాగుణం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. క్రీస్తు బోధనలను అనుసరిస్తే కల్మషం లేని జీవితం గడపవచ్చని, శాంతి మార్గంలో నడుచుకుంటూ సంతోషకరమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. క్రైస్తవ విశ్వాసులు బైబిల్‌ను అధ్యయనం చేసే విధంగా దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని కూడా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. దేశ యువత ఏకాగ్రత కోల్పోకుండా ఉండాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్వ మతాలకు సమాన రక్షణ కల్పించే విధంగా దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాల్సిన అవసరం ఉందని ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రైస్తవ విద్యార్థులు బైబిల్‌తో పాటు భారత రాజ్యాంగాన్ని కూడా చదవాలని సూచిస్తూ, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఫార్మసిటికల్ కెమిస్ట్రీ విభాగంలో నిర్వహించిన ఫ్రీ క్రిస్మస్ వేడుకలకు డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ గాదే సమ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ సాంబా రెడ్డి (యూఎస్ఏ) మాట్లాడుతూ, తాను బీ.ఫార్మసీ చదివిన రోజుల్లో నివసించిన హాస్టల్ గదిలో ఏసుక్రీస్తు ఫోటో ఉండేదని గుర్తు చేసుకున్నారు. ఏసుక్రీస్తు బోధించిన మార్గంలో నడవడం తన జీవితంపై సానుకూల ప్రభావం చూపిందని ఆయన ప్రత్యేకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె. కృష్ణ వేణి, ప్రొఫెసర్ వై.ఎన్.ఆర్., ప్రొఫెసర్ కిషన్, ప్రొఫెసర్ ప్రసాద్, డాక్టర్ సాయదా, డాక్టర్ సుజాత, డాక్టర్ సునీత, సూర్యనారాయణతో పాటు ఇతర అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్రిస్మస్ వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, సౌహార్దం, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించేలా స్ఫూర్తిదాయకంగా సాగాయి.

# యాప్ సక్సెస్ అయ్యిందన్న మరునాడే వెతలు

### చల్లటి చలిలో యూరియా కోసం క్యూలు

### నర్సింహులు పేట మండలంలో రైతులకు కష్టాలు

వరంగల్,డిసెంబర్24(జై భీమ్ న్యూస్): యూరియా యాప్ సక్సెస్ అని ప్రకటించుకున్న ప్రభుత్వానికి సవాల్ విసిరేలా రైతులు మళ్లీ క్యూ కట్టారు. యూరియా కోసం బారులు తీరారు. ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన యాప్ విజయవంతం అయ్యిందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. మరునాడే రైతుల అగచాట్లు కనిపించాయి. యాసంగి పంటల సీజన్ ప్రారంభం కావడంతో యూరియా కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. మొక్కజొన్న, వరి పంట సాగుతో పాటు పలు పంటలకు యూరియా అవసరం ఉండడంతో బారులు తీరారు. గత కొన్ని రోజులుగా యూరియా నిల్వలు లేకపోవడం, ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా యూరియా తీసుకోవాలని ఇటీవల గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. యాప్‌తో పంపిణీ ఇప్పుడు లేదనడంతో బుధవారం నర్సింహులు పేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన పీఏసీఎస్ కార్యాలయాలకు 1150 బస్తాలు యూరియా వచ్చాయి. విషయం తెలుసుకున్న 500 మందికి పైగా రైతులు చలికి వణుకుతూ యూరియా కోసం బారులు తీరారు. క్యూలైన్ల వద్ద తోపుతాట జరగడంతో పలువురు రైతులు కిందపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి తోపులాట జరగకుండా ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. ఒక్కో రైతుకు పంటల ఆధారంగా యూరియాను పంపిణీ చేశారు. కొంతమందికి యూరియా రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

# ఏసుక్రీస్తు బోధనలు సమాజానికి దారి చూపాలి

**ప్రపంచమంతా శాంతి మార్గంలో నడవాలి**
**ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం**
**కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా ఫ్రీ క్రిస్టమస్ వేడుకలు**




**హన్మకొండ, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీలో కేయూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ ప్రధాన గ్రంథాలయం ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ, ప్రపంచమంతా శాంతి మార్గంలో నడవాలంటే ఏసుక్రీస్తు బోధనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ అనేది కేవలం వేడుకకే పరిమితం కాకుండా, ఇతరుల పట్ల దయ, కరుణ, సేవాభావం పెంపొందించే పండుగగా భావించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవంతో జీవిస్తూ, కృతజ్ఞత భావాన్ని చాటుకోవాలని ఆయన సూచించారు. క్రిస్మస్ పర్వదినం ప్రేమ, సోదర భావం, శాంతి సందేశాన్ని సమాజానికి అందిస్తుందని పేర్కొన్న ఆయన, అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో జీవించాలనే సందేశాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుందని అన్నారు. మానవత్వమే మతమని, సేవే నిజమైన ఆరాధన అని ఏసుక్రీస్తు బోధనల సారాంశమని వివరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఇంచార్జ్ జవహర్, విద్యార్థి జేఏసీ వ్యవస్థాపకులు మంద వీరస్వామి, బిఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, విద్యార్థి జేఏసీ చైర్మన్ బొచ్చు తిరుపతి, కన్వీనర్ బోట్ల మనోహర్, కో-కన్వీనర్ ఏల్తూరి సాయి కుమార్, పెండ్యాల రాకేష్, జేఏసీ విద్యార్థి నాయకులు అడ్డూరీ గణేశ్, కౌనుకంటి ప్రశాంత్, రమేష్, సుమన్‌తో పాటు విద్యార్థినులు శ్రావణి, అంజలి, లక్ష్మీ, సౌజన్య, నవ్య, అనూష తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, ఐక్యతతో కూడిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## మేడారం జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఈ నెల 28 నుంచి 31 వరకు ములుగు జిల్లా మేడారం లో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క%-%సారలమ్మ జాతర సందర్భంగా జిల్లాకు తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. భక్తుల రవాణా సౌకర్యం, మౌలిక వసతులు, భద్రతా చర్యలు సమర్థవంతంగా అమలు అయ్యేలా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మేడారం శ్రీ సమ్మక్క%-%సారలమ్మ జాతరతో పాటు నల్లబెల్లి మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గత మేడారం జాతరల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల రాకపోకలు, తాత్కాలిక బస్టాండ్లు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వైద్య సదుపాయాలు, విద్యుత్, అగ్నిమాపక చర్యలు, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం మేడారం జాతర సందర్భంగా భక్తుల రవాణాకు అనువుగా తాత్కాలిక ఆర్‌టీసీ బస్టాండ్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు. లక్ష్మీపురం పరిధిలోని ఎస్ఎన్ఎం క్లబ్ మైదానం, ఓ సిటీ గ్రౌండ్‌లను సందర్శించి, బస్టాండ్ ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తకుండా బస్సుల నిలుపుదల, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ సక్రమంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సునీత, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, ఆర్డీఓ సుమా, డిపిఓ కల్పన, జిల్లా ఫైర్ అధికారి రెడ్డి, ఆర్‌టీసీ డీఎం ధరమ్ సింగ్, ఐటిడిఎ పీఓ అజిత్ రెడ్డి, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. మేడారం శ్రీ సమ్మక్క%-%సారలమ్మ జాతరను శాంతియుతంగా, భక్తులకు అనుకూలంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ సందర్భంగా తెలిపారు.

## వినియోగదారుల హక్కులపై విస్తృత అవగాహన కల్పించాలి

**హనుమకొండ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై.వి. గణేష్**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవం**
**పాల్గొన్న అధికారులు, వినియోగదారుల ఫోరం ప్రతినిధులు**



**హన్మకొండ, 24 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

సమాజంలో వినియోగదారులు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే మోసాలకు గురికాకుండా జాగ్రత్త పడగలరని హనుమకొండ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాలు, తూనికలు%-%కొలతలు శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ మాట్లాడుతూ, వినియోగదారులు తమ హక్కులు తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా తూకాల్లో మోసాల కారణంగా వినియోగదారులు ఎక్కువగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. దీనిని నివారించేందుకు తూనికలు%-%కొలతల శాఖ అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం తప్పనిసరిగా తూకాల రాళ్లకు స్టాంపింగ్ చేయించుకోవాలని వ్యాపారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే వినియోగదారులు ఏ వస్తువు కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లులు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. బిల్లులు, రసీదులు ఉండటం వల్ల మోసాలకు గురైనప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వ శాఖలు, వినియోగదారుల ఫోరమ్‌లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లా వినియోగదారుల ఫోరం సూచనలను పరిగణనలోకి తీసుకొని వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వినియోగదారుల ఫోరం పునరుద్ధరణ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా సాంకేతిక, వినూత్న పద్ధతులను వినియోగించి వినియోగదారుల కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వాజిద్ అలీ, తూనికలు%-%కొలతల శాఖ అధికారి వెంకటేష్, రాష్ట్ర వినియోగదారుల ఫోరం అధ్యక్షులు రతన్ సింగ్ ఠాగూర్, కార్యదర్శి సూరజ్, ఓరుగల్లు వినియోగదారుల ఫోరం సభ్యులు దండు యుగేందర్, బండ వివేకానంద, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు

**వరంగల్, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 6 మంది వాహనదారులను పోలీసులు పట్టుకోగా, ఈ కేసులను విచారించిన వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. లక్ష్మీనారాయణ వారికి మొత్తం రూ.2,800 జరిమానా విధించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 27 మందిపై కోర్టు మొత్తం రూ.19,600 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె. సుజాత తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయాలు సంభవించే ప్రమాదం ఉన్నందున, ఇటువంటి ఉల్లంఘనలపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. రహదారి భద్రత దృష్ట్యా వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి ఊరేగింపుకు భారీ రథ నిర్మాణంపై కసరత్తు

**స్థపతి వల్లినాయగం నేతృత్వంలో నమూనాల పరిశీలన**



**వరంగల్, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న మాడవీధులలో, శ్రీ భద్రకాళి అమ్మవారి ఊరేగింపు నిమిత్తం ఒక భారీ రథం తయారు చేయుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లినాయగం నేతృత్వంలో దేవాలయ చైర్మన్, ధర్మకర్తల మండలి, కార్యనిర్వహణాధికారి, అర్చకులతో కూడిన సమావేశం నిర్వహించి, రథ నిర్మాణానికి సంబంధించిన వివిధ నమూనాలను పరిశీలించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని శాశ్వతంగా నిలిచే విధంగా, భక్తుల సౌకర్యార్థం 30 అడుగులు, 40 అడుగులు, 50 అడుగుల ఎత్తు కలిగిన రథ నమూనాలపై చర్చించి, పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ నమూనాలకు సంబంధించిన పూర్తి ప్లాన్లు, అంచనా వ్యయాలు (ఎస్టిమేట్లు) త్వరలోనే సిద్ధం చేసి అందజేస్తామని స్థపతి వల్లినాయగం తెలిపారు. ప్లాన్లు అందిన అనంతరం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన మరో సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకుంటామని ఆలయ చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి వెల్లడించారు. ఈ సందర్భంగా స్థపతి వల్లినాయగంని దేవాలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించి, శ్రీ భద్రకాళి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. ఈ సమావేశంలో దేవాలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వరరావు, అనంతుల శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, అర్చకులు శ్రీభద్రకాళి శేషు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి మేడారం జాతరను విజయవంతం చేద్దాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**వరంగల్ / మేడారం, 23 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క%-%సారలమ్మ జాతరను సురక్షితంగా, ప్రశాంతంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని స్థాయి పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశించారు. జనవరి చివరి వారంలో ప్రారంభం కానున్న ఈ మహాజాతరకు లక్షలాది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. మేడారం సమ్మక్క%-%సారలమ్మ జాతరకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు ట్రాఫిక్ బందోబస్త్ బాధ్యతలు అప్పగించడంతో, సీపీ స్వయంగా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర సీనియర్ పోలీస్ అధికారులతో కలిసి హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి మేడారం జాతర జరిగే ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారి మార్గాలను పరిశీలించి, వాహనాల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలు, ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడే అవకాశమున్న చోట్లు, భక్తుల రాకపోకలకు ఆటంకం కలిగే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారు. ఈ మార్గాల్లో చేపట్టాల్సిన బందోబస్త్ చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సీపీ, భారీ వాహనాల నియంత్రణ, ఆర్టీసీ బస్సుల రాకపోకలు, ప్రైవేట్ వాహనాల పార్కింగ్ విధానం, భక్తుల కోసం ఏర్పాటు చేయనున్న హోల్డింగ్ ఏరియాలపై సమగ్రంగా చర్చించారు. గట్టమ్మ గుట్ట వద్ద ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల కోసం కేటాయించిన పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించిన ఆయన, అక్కడి నుంచి జాతర ప్రదేశాన్ని చేరుకునే మార్గాలు సజావుగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే అమలు చేయాల్సిన ప్రత్యామ్నాయ మార్గాలపై కూడా అధికారులను అడిగి తెలుసుకొని, అవసరమైతే అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించి రద్దీని సమర్థవంతంగా నియంత్రించాలని సూచించారు. జాతర సమయంలో భక్తుల భద్రత, సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేసిన సీపీ, మహిళలు, వృద్ధులు, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎమర్జెన్సీ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌తో పాటు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం పెంచుకొని పనిచేస్తేనే జాతరను విజయవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం మేడారం చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సమ్మక్క%-%సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలిస్తూ భద్రతా ఏర్పాట్లపై స్థానిక అధికారులతో చర్చించారు. ఈ పర్యటనలో సీపీ వెంట ములుగు ఎస్పీ సుధీర్ కేకన్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ములుగు ఓఎస్డీ శివం ఉపాధ్యాయ, అదనపు డీసీపీ ప్రభాకర్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, సత్యనారాయణ, సతీష్ బాబు, ములుగు డీఎస్పీ రవీందర్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. మేడారం సమ్మక్క%-%సారలమ్మ జాతరను శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని, భక్తులు నిర్భయంగా జాతరకు హాజరై అమ్మవార్లను దర్శించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఈ సందర్భంగా తెలిపారు.

## ఎం.ఎస్. ఆచార్య-మాడాభూషణం రంగనాయకమ్మ స్మారక గోల్డ్ మెడల్ ఏర్పాటు

**ఎం.ఏ. జర్నలిజం టాపర్‌కు ఏటా అవార్డు - 2027 నుంచి అమలు**



**హన్మకొండ, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, "జనధర్మ", "వరంగల్ వాణి" పత్రికల వ్యవస్థాపకులు ఎం. ఎస్. ఆచార్య, లేట్ మాడాభూషణం రంగనాయకమ్మ స్మారకార్థంగా గోల్డ్ మెడల్‌ను ఏర్పాటు చేసినట్లు కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తెలిపారు. ఈ గోల్డ్ మెడల్‌ను కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆంగ్ల విభాగ ఆచార్యులు ఆచార్య ఎం. రాజగోపాలాచార్య మరియు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ గోల్డ్ మెడల్ ఏర్పాటు కోసం రూ.3.00 లక్షలను విశ్వవిద్యాలయ గోల్డ్ మెడల్ ఖాతాలో జమచేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఎం.ఏ. జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి ఈ గోల్డ్ మెడల్‌ను ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ అవార్డు 2027 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానుందని తెలిపారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్‌కు సంబంధించిన ఉత్తర్వులను కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆచార్య ఎం. రాజగోపాలాచార్య చేతులకు అందజేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, పత్రికా రంగంలోనూ విశేష సేవలందించిన ఎం. ఎస్. ఆచార్య, మాడాభూషణం రంగనాయకమ్మల స్మరణార్థంగా ఈ గోల్డ్ మెడల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆచార్య బి. సురేష్ లాల్, ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ ఎస్. మల్లేశ్వర్, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సుకు కేయూ పరిశోధక విద్యార్థి అంకిళ్ళ శంకర్

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**



భువనేశ్వర్ (ఒడిశా)లోని కలింగ విశ్వవిద్యాలయంలో ఆల్ ఇండియా పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే 62వ అంతర్జాతీయ సదస్సులో "సోషల్ మూమెంట్స్ ఇన్ ఇండియా ఆ రివ్యూ" అనే అంశం పై ప్రసంగించే అవకాశం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన కేయూ విద్యార్థి అంకిళ్ళ శంకర్ దక్కింది. గతంలో కూడా పలు, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని అనేక అంశాలపై ప్రసంగించడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీలో రిటైర్డ్ ప్రొఫెసర్ దినేష్ కుమార్ పర్యవేక్షణలో రీసెర్చ్ పరిశోధన చేస్తున్నానని తెలిపారు. ఈ నెల 27, 28 తేదీల్లో భువనేశ్వర్ (ఒడిశా)లోని కలింగ విశ్వవిద్యాలయంలో పాల్గొని పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నాడు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకులు,పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## రైలులో యువకుడికి గుండెపోటు

**అధికారుల నిర్లక్ష్యంతో చికిత్స అందక మృతి**



**ముంబై,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

ముంబైలోని స్థానిక రైలులో ప్రయాణిస్తున్న యువకుడు గుండెపోటుకు గురై చికిత్స పొందలేక మృతి చెందాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్-పన్వేల్ రైలులో ప్రయాణిస్తున్నప్పుడు ఛాతీ నొప్పి వచ్చి హర్ష్ పటేల్ (25) కుప్పకూలిపోయాడు. తోటి ప్రయాణికులు వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. ఆ యువకుడిని వెంటనే వాషి స్టేషన్‌లో దింపి 108 అంబులెన్స్‌లో ఉంచారు. కానీ ఈ సమయంలో అంబులెన్స్ డ్రైవర్ భోజనం చేయడానికి వెళ్ళాడు. చాలా సేపటి తర్వాత, హర్ష్‌ను చివరకు పోలీసు జీపులో నవీ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఆసుపత్రికి తరలించారు. కానీ ఆ యువకుడు ఆసుపత్రికి చేరుకునే సమయానికి ప్రాణాలు కోల్పోయాడు. మరణానికి కారణం గుండెపోటు అని, సకాలంలో చికిత్స పొంది ఉంటే యువకుడిని కాపాడి ఉండేవారని వైద్యులు తెలిపారు. 24 గంటలూ అంబులెన్స్‌లో ఉండాల్సిన డ్రైవర్లు ప్రత్యామ్నాయ మార్గాలు తీసుకోకుండా భోజనం చేయడానికి వెళ్లకూడదని, జరిగినది తీవ్రమైన నిర్లక్ష్యం అని యువకుడి కుటుంబం ఆరోపించింది. రైల్వే పోలీసులు కూడా తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారని ఆ కుటుంబం చెబుతోంది. వాషి స్టేషన్‌లో స్ట్రెచర్లు, వీల్‌చైర్లు, ప్రథమ చికిత్స పెట్టెలు లేదా సిపిఆర్-శిక్షణ పొందిన రైల్వే అధికారులు లేరని, హర్ష్ పటేల్ అత్యవసర సంరక్షణ, చికిత్స పొందకుండానే మరణించారని ఆమె సోదరి అమిక ఆరోపించింది.

# మెగా రివార్డ్ మేళా-2025లో హసన్‌పర్తి పోలీస్ టెక్ టీంకు రాష్ట్రస్థాయి ప్రశంసలు

**హసన్ పర్తి, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**




పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఆన్‌లైన్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ టెక్ టీం సభ్యుడు కానిస్టేబుల్ సోమన్నకు మెగా రివార్డ్ మేళా-2025లో విశిష్ట గౌరవం లభించింది. డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ వి.వి. శ్రీనివాసరావు కానిస్టేబుల్ సోమన్నకు ప్రశంసా పత్రమును అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో ఆన్‌లైన్, సాంకేతిక విభాగాల్లో సేవలందిస్తున్న సిబ్బంది పనితీరును ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన మెగా రివార్డ్ మేళాలో, హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ టెక్ టీం చేసిన సేవలను ప్రత్యేకంగా గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ పోలీస్ వ్యవస్థలో ఆన్‌లైన్ సేవల అభివృద్ధికి అందించిన సేవలు, పనితీరు, బాధ్యతాయుతమైన విధులు నిర్వహణకు గాను ఈ గౌరవం లభించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిన సందర్భంగా బుధవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా, ఇన్‌స్పెక్టర్ వట్టే చేరాలు కానిస్టేబుల్ సోమన్నను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీస్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో టెక్ టీం పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ఇలాంటి రివార్డులు సిబ్బందిలో మరింత బాధ్యతాభావాన్ని పెంచడమే కాకుండా, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు ప్రోత్సాహకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో అంకితభావంతో పని చేసి పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు. కానిస్టేబుల్ సోమన్నతో పాటు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ టెక్ టీం సభ్యుల కృషిని ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది ప్రశంసించారు. ఈ రాష్ట్రస్థాయి పురస్కారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌కు గర్వకారణంగా నిలిచిందని, ఇతర సిబ్బందికి కూడా ఇది ప్రేరణగా మారుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం డాక్టర్ సంకినేని





**తెలుగు క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

ఆల్ ఇండియా పొలిటికల్ సైన్స్ ఐపీఎస్ఏ ఆధ్వర్యంలో ఈనెల 27 28 తేదీలలో ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో ఉన్న కళింగ యూనివర్సిటీలో అంతర్జాతీయ సదస్సు జరుగుతుంది ఈ సదస్సులో సోషల్ మూమెంట్ ఇన్ ఇండియా ఏ రివ్యూ అనే అంశం మీద పేపర్ ప్రెజెంటేషన్ చేయడం కోసం కాకతీయ యూనివర్సిటీ రాజనీత శాస్త్ర విభాగ అధిపతి వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామానికి చెందిన డాక్టర్ సంకినేని వెంకటయ్య కు ఆహ్వానం అందింది వీరితో పాటు డాక్టర్ జి కృష్ణయ్య బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, అధ్యాపక బృందం డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, వాడపల్లి నాగరాజు రీసెర్చ్ స్కాలర్స్ అంకెల్ల శంకర్, కళ్లేపల్లి ప్రశాంత్, రుబీన, కరిష్మా చందర్, వంశీ వివిధ కాలేజీలకు చెందిన ఇరవై ఐదు మంది రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పాల్గొని వివిధ అంశాల మీద పేపర్ ప్రెజెంటేషన్ చేయనున్నారు.

## హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి రుషికొండ ప్యాలెస్


**అమరావతి,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

విశాఖ రుషికొండ ప్యాలస్‌పై మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం జరిగిందని... హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ప్యాలెస్‌ను ఇచ్చే అంశంపై పరిశీలించినట్లు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కానీ కొంతమంది హోటల్ కోసం అదనపు స్థలం కావాలని అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు స్థలంలో ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనలోకి వస్తాయని.. ఆ 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదన్నారు. తమకు ఇదో సవాల్‌గా మారిందన్నారు. ఎల్లుండి మరోసారి సమావేశం అవనున్నట్లు చెప్పారు. రుషికొండ నిర్మాణాలపై మళ్ళీ నిర్మాణాలు చేసే అవకాశం ఉందని.. పైన రెండు ఫ్లోర్లు వేసుకునే అవకాశం ఉందన్నారు. రుషికొండ చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు, టూరిస్ట్ అవసరాల కోసం ఉంచుతామని చెప్పారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్ గ్రూప్, అట్మాస్పియర్ కోర్ వంటి గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రుషికొండపై ఇప్పుడు తలబద్దలు కొట్టుకోడానికి ఆనాటి ప్రభుత్వమే కారణమని ఏపీ టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. ఆదాయం వచ్చే భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. మరోసారి రుషికొండ వినియోగంపై చర్చ జరుగుతుందన్నారు. అనేక ప్రపోజల్స్ వస్తున్నాయని.. వయబుల్ ప్రాజెక్ట్ ఏంటి అనే అంశంపై దృష్టి పెట్టామని తెలిపారు. సముద్రం ఆటు పోట్ల వల్ల రుషికొండ కింద 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తాయన్నారు. ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనల పరిధిలోకి ఉంటాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఇంకా.. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ 3వ భేటీ బుధవారం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీ టీఏ సీఈఓ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు పాల్గొనగా... మంత్రి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు.

## తెలంగాణలో 12,706 గ్రామ పంచాయతీలకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త

మొదటి పేజీ తరువాయి



సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్ల కోసం కోస్గీ కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ముఖ్య మంత్రి, ప్రజాప్రతినిధులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించి ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికలు ముగిశాయని, ఇకపై పార్టీలు, పంథాలు పక్కనపెట్టి ప్రతి పౌరుడిని కుటుంబ సభ్యుడిలా చూడాలని అన్నారు. ఎవరి పట్లా వివక్ష చూపరాదని స్పష్టం చేశారు. మార్చి 31లోపు గ్రామ పంచాయతీలకు రావాల్సిన రూ.3 వేల కోట్ల నిధులను తెప్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని సీఎం హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని, సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ కార్యరూపంలోకి తీసుకొస్తామని తెలిపారు. విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందించే కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందిస్తున్నామని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గాన్ని విద్య, పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసి దేశానికి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా ప్రజాప్రతినిధులు, కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

**న్యూఢిల్లీ,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీకరిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్‌కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, భారతదేశం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధానాలను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలుష్యానికి ఒక కీలక కారణమవుతోందని అన్నారు. 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌పెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. పెద్దఎత్తున శిలాజ ఇంధనం వాడకమే ఇందుకు కారణమవుతోంది. మనం ప్రత్యామ్నాయ పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రజలు వెనకాడుతున్నారు' అని గడ్కరి అన్నారు. బయో ఇంధనాల వాడకం ద్వారా స్వయం సమృద్ధి భారత్ దిశగా మనం ముందుకు వెళ్లలేమా అని గడ్కరి ప్రశ్నించారు. తాను 100 శాతం ఇథనాల్‌తో కారును వాడుతున్నానని, ఇది 60 శాతం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేస్తోందని, పొల్యూషన్ అనేదే లేదని చెప్పారు. గతంలోనూ నితిన్ గడ్కరి ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుండటంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎప్పుడు వచ్చినా రెండు మూడు రోజులే ఉంటానని, ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనుకుంటానని చెప్పారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను.

# వర్ధన్నపేట ఎమ్మెల్యే స్పందనకు మరో నిదర్శనం

**అందుబాటులో ఉండే నాయకత్వానికి కె.ఆర్. నాగరాజు ఆదర్శం**

**హన్మకొండ / హైదరాబాద్, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు ప్రజల పట్ల, కార్యకర్తల పట్ల చూపుతున్న స్పందనకు మరోసారి నిదర్శనం లభించింది. అనుకోకుండా ఫోన్ చేసినప్పటికీ ఎలాంటి ఆలస్యం లేకుండా స్పందించి, సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయడం ఆయన ప్రజాస్వామ్య దృక్పథాన్ని ప్రతిబింబించింది. ఆ సమయంలో ఎమ్మెల్యే హైదరాబాద్ నుంచి హనుమకొండకు ప్రయాణంలో ఉన్నప్పటికీ, “కలుస్తాను” అని హామీ ఇచ్చి తన విలువైన సమయాన్ని కేటాయించారు. వెంటనే ప్రయాణ మార్గంలోనే ఉప్పల్ వద్ద భేటీ ఏర్పాటు చేసి, ప్రత్యక్షంగా కలవడం ఆయన అందుబాటులో ఉండే నాయకత్వానికి స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది. ఈ ఆత్మీయ సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సంక్షిప్తంగా అయినప్పటికీ సారవంతమైన చర్చ జరిగింది. ప్రజా సమస్యలపై ఎప్పుడూ స్పందించే తత్వం, కార్యకర్తలు%–%ప్రజలతో నిరంతరం అనుసంధానంగా ఉండాలనే ఆలోచన ఎమ్మెల్యే వ్యక్తిత్వాన్ని మరింత ఉన్నతంగా నిలబెట్టిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.





ప్రజాసేవనే లక్ష్యంగా రాజకీయ జీవితం కొనసాగిస్తున్న కె.ఆర్. నాగరాజు, సమస్య చెప్పిన వెంటనే స్పందించడం, ప్రజల మాట వినడానికి సమయం కేటాయించడం వంటి లక్షణాలతో నాయకత్వానికి కొత్త అర్థం చెబుతున్నారని వారు ప్రశంసించారు. సమయపాలన, నిబద్ధత, అందుబాటు అనే అంశాల్లో ఎమ్మెల్యే చొరవ ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమయానికి స్పందించే నాయకుడు ఎలా ఉండాలో మరోసారి నిరూపించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు చొరవకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

# తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలోస్‌గా







**కాకతీయ యూనివర్సిటీకి చెందిన ఇద్దరు అధ్యాపకుల ఎంపిక**

**హన్మకొండ, 24 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్‌లోని నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్.జి.ఆర్.ఐ)లో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (టిఎఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండక్షన్ సమావేశంలో, కాకతీయ యూనివర్సిటీకి చెందిన ఇద్దరు ప్రముఖ అధ్యాపకులు తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలోస్‌గా ఎంపికై విశేష గౌరవం పొందారు. శాస్త్రీయ పరిశోధన, అకాడమిక్ బోధన, సమాజానికి చేసిన సేవలను గుర్తిస్తూ ఈ ఫెలోషిప్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీకి చెందిన మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. సిహెచ్. రాధిక ఇంజినీరింగ్ విభాగం నుంచి, అలాగే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు చెందిన డా. స్వరూపా రాణి మెడికల్ సైన్సెస్ విభాగం నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలోస్‌గా ఎన్నికయ్యారు. ఇండక్షన్ సమావేశంలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రతినిధులు వారికి అధికారికంగా ఫెలోషిప్‌లను అందజేశారు. ఈ గౌరవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్. మోహన్ రావు, జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ సత్యనారాయణతో పాటు పలువురు శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, అకాడమీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో శాస్త్రీయ పరిశోధనలకు, నూతన ఆవిష్కరణలకు తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వేదికగా నిలుస్తోందని తెలిపారు.



డా. సిహెచ్. రాధిక ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా సేవలందిస్తూనే, బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బిఓఎస్) ఛైర్‌పర్సన్‌గా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పరిశోధన రంగంలో, బోధనలో, విద్యార్థుల మార్గనిర్దేశంలో ఆమె చేసిన సేవలు ఈ ఫెలోషిప్‌కు కారణమని అకాడమీ ప్రతినిధులు పేర్కొన్నారు. అలాగే డా. స్వరూపా రాణి ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్‌గా పనిచేస్తూ, ఫార్మసీ విద్య, పరిశోధన, సిలబస్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. ఫార్మాస్యూటికల్ సైన్సెస్ రంగంలో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభించిందని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీకి చెందిన ఇద్దరు అధ్యాపకులు ఒకేసారి తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలోస్‌గా ఎంపిక కావడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డా. సిహెచ్. రాధిక, డా. స్వరూపా రాణిలను ఘనంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో సరదాగా గడపండి

**అతిచేస్తే విశాఖ జైలుకు వెళ్లాల్సిందే: కమిషనర్**

**విశాఖపట్టణం,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

న్యూ ఇయర్ వేడుకలకు అంతా సిద్ధం అవుతున్నారు.. 2025కి బైబై చెప్పేసి.. 2026కి గ్రాండ్‌గా వెల్‌కం చెప్పేందుకు రెడీ అవుతున్నారు.. అయితే, చట్టపరంగా న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయండి, హద్దు మీరితే విశాఖ సెంట్రల్ జైలే గతి అని మాస్ వార్నింగ్ ఇచ్చారు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి.. న్యూ ఇయర్ ముసుగులో మత్తు సరఫరా చేసే ముఠాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. న్యూ ఇయర్ వేడుకలను నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని.. ఈవెంట్ ఆర్గనైజర్లకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.. న్యూ ఇయర్ ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.. పార్టీల్లో మత్తు కలిగించే పదార్థాలు వాడకం నిషేధమని, కొత్త సంవత్సరం ముసుగులో నిబంధనలు అతిక్రమిస్తే జైల్లో ఊసలు లెక్కపెట్టాల్సిందే నన్నారు.. బస్సులు, రైళ్ల తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నామని, ఇతర రాష్ట్రాల నుండి గంజాయి, డ్రగ్స్ రవాణా, సరఫరాపై ప్రత్యేక నిఘా పెడుతున్నామన్నారు. న్యూ ఇయర్ మాటునా ఎవరైనా మాదక ద్రవ్యాలు విక్రయించిన, సేవించిన వారందరిపై చట్టపరమైన చర్యలు తప్పవని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు..

# ఎఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

**ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు**
**ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన**

**హైదరాబాద్,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

ఎఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఎఐ వచ్చింది. ఈ ఎఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్–టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు? అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ఉద్యోగ పరీక్షల్లో హైటెక్ కాపీయింగ్ ముప్పు మరోసారి వెలుగుచూసింది. ఆధునిక సాంకేతికతను అక్రమ మార్గాల్లో వినియోగిస్తూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అధికారంలో ఉన్నప్పుడూ..ఇప్పుడూ విమర్శలే

**టిడిపి ,జనసేనలపై మండిపడ్డ జగన్**

**అమరావతి,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

టీడీపీ, జనసేన పార్టీల అబద్ధపు ప్రచారాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. టీడీపీ, జనసేన పార్టీలు అధికారం లోకి రాకముందు కూడా, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గత వైసీపీ ప్రభుత్వంపై నిరంతరం ఆరోపణలు చేస్తున్నాయని జగన్ విమర్శించారు. వైసీపీ పాలనలో ఏపీ బ్రాండ్ దెబ్బతిందని, రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోయాయని, పారిశ్రామికవేత్తలు పారిపోయారని, ఎలాంటి పారిశ్రామిక పురోగతి లేదంటూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలు నిజమైతే రాష్ట్రంలోని తయారీ, పారిశ్రామిక రంగాల పనితీరు అత్యంత దారుణంగా ఉండేదని జగన్ వ్యాఖ్యానిం చారు. కానీ వాస్తవ గణాంకాలు మాత్రం పూర్తి భిన్నమైన పరిస్థితిని స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ ఈ నెల విడుదల చేసిన అధికారిక గణాంకాల ప్రకారం, 2019–2024 కాలంలో ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ప్రథమ స్థానంలో, యావత్ దేశంలో 5వ స్థానంలో నిలిచిందని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, పారిశ్రామిక రంగం మొత్తం పురోగతిలో కూడా ఆంధప్రదేశ్ దక్షిణ భారతంలో నెం.1గా, దేశవ్యాప్తంగా 8వ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఇలాంటి గణాంకాలు ఉన్నప్పటికీ బ్రాండ్ ఏపీ నాశనమైందని ఎలా చెబుతారని ప్రశ్నించిన జగన్, ఇది సమర్థవంతమైన పాలన ఫలితమా? లేక కావాలనే చేసిన దుష్ప్రచారమా? అని నిలదీశారు. చివరగా, నిజాలు ఎప్పటికైనా బయటకు వస్తాయని పేర్కొంటూ ‘సత్యమేవ జయతే‘ అంటూ తన వ్యాఖ్యలను ముగించారు.

# కానిస్టేబుళ్లను మోసం చేసిన ఎఎస్ఐ

**విశాఖపట్టణం,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

విశాఖ నగరంలోని గాజువాక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైపై కేసు నమోదైంది. 2023లో నలుగురు కానిస్టేబుళ్ల నుంచి అధిక వడ్డీ ఆశ చూపి రూ.15 లక్షల వరకు వసూలుచేసిన ఏఎస్సై మోతుపల్లి నర్సింహరాజుపై కేసు నమోదు చేసినట్లు సీఐ పార్థసారథి తెలిపారు. 2023 జూన్‌లో ట్రాఫిక్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తున్న నర్సింహరాజు సహచర కానిస్టేబుళ్లు సన్యాసినాయుడు, శేఖర్, త్రినాథ్, రవి, నానాజీల నుంచి రూ.15.30 లక్షలను అధిక వడ్డీ ఆశ చూపి తీసుకున్నాడు. రూ.లక్షకు రూ.10 వేలు చొప్పున రెండు నెలల పాటు వడ్డీ చెల్లించాడు. ఆ తర్వాత నుంచి తాను షేర్‌మార్కెట్‌లో క్రిప÷–టో కరెన్సీ ట్రేడింగ్‌లో నష్టపోయానని తప్పించుకుంటూ వచ్చాడు. రోజులు గడిచిపోతున్నా న్యాయం జరగకపోవడంతో కానిస్టేబుల్ సన్యాసినాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం దీనిపై విచారణ చేస్తున్నట్లు సీఐ పార్థసారథి తెలిపారు.

# రెండోరోజూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎసిబి సోదాలు

**అమరావతి,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా రెండోరోజూ ఎసిబి దాడులు కొనసాగాయి. పలువురు సబ్ రిజిస్ట్రా, కార్యాలయ సిబ్బంది ఇళ్లలో సోదాలు కొనసాగించింది. 14 ప్రాంతాల్లో అధికారులు సోదాలు జరిపిని అధికారులు, వాటిలో కొన్ని చోట్ల బుధవారం కూడా సోదాలను కొనసాగించారు. తనిఖీల్లో భాగంగా మొత్తం 4 కేసులు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు ధ్రువీకరించారు. అనంతపురం సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు కుమారుడి బ్యాంకు ఖాతాలోని రూ.5 లక్షల నగదు సీజ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, కార్యాలయ సిబ్బంది ఇంట్లో డాక్యుమెంట్లను పరిశీలించారు. వారికి సంబంధించిన బ్యాంకు ఖాతాలను పరిశీలించారు.

# తాళ్లూరు బాలిక వసతి గృహం ప్రారంభం

**ఒంగోలు,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

ప్రకాశం జిల్లా తాళ్లూరులో రూ.2 కోట్లతో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. ఎనిమిది నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 100 మంది విద్యార్థినిలకు ఇక్కడ వసతి కల్పించనున్నారు. విద్యారంగంలో పరిస్థితులు మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిందన్నారు. దానిని గాడిన పెడుతున్నామని అన్నారు. మౌలిక వసతులకు అధికనిధులు వెచ్చిస్తున్నామని మంత్రి అన్నారు. దీని అభివృద్ధి కోసం అవసరమైన వసతులు కల్పిస్తామని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి హామీ ఇచ్చారు. దర్శి నియోజకవర్గం తెదేపా బాధ్యులు గొట్టిపాటి లక్ష్మి, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

**20మంది ముఠా సభ్యులను పట్టుకున్నాం**
**మాదాపూర్ డీసీపీ రితు రాజ్ వెల్లడి**

**హైదరాబాద్,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

# పరుగెత్తుతుండగా గుచ్చుకున్న పెన్సిల్

**రక్తస్రావంతో చిన్నారి విద్యార్థి మృతి**

**ఖమ్మం,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

తను రాసుకునే పెన్సిల్ విద్యార్థి ప్రాణం తీసింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో బుధవారం జరిగింది. విహార్ (6) స్థానిక ప్రైవేటు పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం పాఠశాల విరామ సమయంలో మూత్రశాలకు వెళ్లి తిరిగి పరుగెత్తుకుంటూ తరగతి గదికి వస్తుండగా.. అదుపు తప్పి కింద పడిపోయాడు. అదే సమయంలో చిన్నారి చేతిలో ఉన్న పెన్సిల్ గొంతులో గుచ్చుకుంది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో 108 వాహనంలో కూసుమంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు

**రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం**
**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజనరీ నేత**
**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్**



**నిజామాబాద్,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ.1.70 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

**రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే**
**బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు**



**మెదక్,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు. 'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించింద్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగురి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెళ్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తింద్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచింద్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

**ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెకు పరామర్శ**
**కొత్తబట్టలు పెట్టి, 50వేల చెక్కు అందచేత**
**వికాలాంగ మనవడికి లక్ష చెక్కు అందించిన పవన్**



**గుంటూరు,డిసెంబర్ 24(ఆర్ఎన్ఎ):**

గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు. ఆపై వృద్ధురాలికి కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

# పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

**కరీంనగర్,డిసెంబర్24(జై భీమ్ న్యూస్) :**

గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# వాజ్‌పేయ్ ఆశయాలకు అనుగుణంగా మోడీ పాలన

**నేటి తరానికి వాజ్‌పేయ్ విలువలు ఆదర్శం**
**నేడు వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ**
**బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్**

**విజయవాడ,డిసెంబర్ 24(జై భీమ్ న్యూస్):**

అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు. వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా మోదీ అద్భుతమైన పాలన సాగిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్, వికసిత్ ఏపీ కోసం అందరం కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. సుపరిపాలన యాత్రలకు, సభలకు సహకారం అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 25న జరిగే వాజ్ పేయి భారీ విగ్రహం ఆవిష్కరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు. వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా , ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు. ఈ యాత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశారన్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు.

# జగన్ హయాంలో తిరుమల భ్రష్టు

**విలేకర్లతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

అమరావతి,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీలో అనేక అవినీతి కార్యక్రమాలు జరిగాయని.. అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సైతం సంచలన విషయాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులనే కాకుండా.. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులను కూడా అనేక ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. అంతేకాదు.. తిరుమల వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పించే విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిం దంటూ మండిపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నేడు ఆయన నేడు బయటకు వచ్చి ఎటువంటి అక్రమాలు జరగలేదని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ పాలనలో అన్నప్రసాదంలో కానీ, వసతి విషయంలో కానీ అక్రమాలన్నీటిని బయటకు తీస్తున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి అని.. ఆ రోజు 90 శాతానికి పైగా సామన్య భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగే, లడ్డు ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిని కూడా అన్ని పరీక్షలు నిర్వహించి తరువాతే లడ్డు తయారీకి ఉపయోగిస్తున్నామని వివరించారు. ఇవన్నీ చూసి ఓర్వలేక.. పత్రికల ద్వారా తిరుమలపై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారంటూ వైసీపీ నాయకులపై మండిపడ్డారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ పదవిని కట్టబెట్టడమే గత ప్రభుత్వ తప్పు అని ప్రజలందరూ అనుకుంటున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. ఇది చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులుగా వచ్చాయన్నారు.

# ఇకపై సినిమా టిక్కెట్ ధరల హేతుబద్ధీకరణ

**బడ్జెట్ పేరుతో ఎడాపెడా పెంచకుండా చర్యలు**
**ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్**

**అమరావతి,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

ప్రతిసారి సినిమా బ్జడెట్ ప్రకారం టికెట్ రేట్లు పెంచుతున్నామని, ఇకపై ఇందుకోసం ఓ నూతన విధానాన్ని రూపొందిస్తామని ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం సచివాలయంలో సినిమా టికెట్ల హేతుబద్ధీకరణపై కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా అనేక అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు. ఇప్పటి వరకూ పాత జీవో, సినిమా బడ్జెట్ ప్రకారం సినిమా టికెట్ రేట్లు పెంచుతున్నాం. ఇక నుంచి అలా కాకుండా ఓ విధానాన్ని రూపొందించాలని నిర్ణయించాం. అన్నింటికీ కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్లు రేట్లు పెంచే విధానాన్ని పరిశీలిస్తున్నాం అని అన్నారు.. సినిమాలకు టికెట్ ధరను ఎంత నిర్ణయించాలనే విషయమై కమిటీ చర్చిస్తోంది. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబ్యూటర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకుంటాం. పాన్ ఇండియా సినిమా వల్ల నిర్మాతలకు బడ్జెట్ విపరీతంగా పెరుగుతోంది. నిర్మాతలకు ప్రభుత్వం మద్దతు నిచ్చేలా కమిటీ నిర్ణయం తీసుకుంటుంది. అదే సమయంలో సామాన్యులకూ భారం కాకుండా, సినీ పరిశ్రమకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ దర్శకుడు తేజ మాట్లాడుతూ.. సినిమా థియేటర్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. థియేటర్లో టికెట్ ధర కంటే పాప్‌కార్న్ ధర ఎక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారించాలి కోరినట్లు వివరించారు. ఓటీటీ పైరసీ వల్ల సినిమా పరిశ్రమ నష్టపోతోందన్న తేజ.. సినిమా ఇండస్ట్రీ వైపు నుంచి తమ అభిప్రాయాన్ని కమిటీలో చెప్పినట్లు పేర్కొన్నారు.



## పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

**పిపిపి విధానం దేశవ్యాప్తంగా అమలువుతోంది**
**విమర్శలను సమర్ధంగా తిప్పి కొట్టాల్సిందే**
**అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ**



**అమరావతి, డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం.. పీపీపీ విధానంపై ముందుకేనని తేల్చి చెప్పారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కేంద్రం మార్గదర్శకాల మేరకు వీజీఎఫ్‌కు నిర్ణయం తీసుకున్నామన్నారు. వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు ఉంటుందని తెలిపారు. టెండర్ల పక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల వ్యవహారం కూటమి సర్కార్, వైసీపీ మధ్య తీవ్రమైన యుద్దానికే తెరలేపింది.. పీపీపీ మోడ్‌ను వ్యతిరేకిస్తూ వైసీపీ పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించి.. చివరకు కోటికి పైగా సంతకాలను గవర్నర్‌కు అందజేసిన విషయం విదితమే కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించనున్న మెడికల్ కాలేజీల టెండర్ల పక్రియపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైద్య విద్య, వైద్య మౌలిక సదుపాయాల కల్పన విషయంలో వెనక్కి తగ్గేదే లేదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. టెండర్ల పక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, బిడ్డర్స్ తో నేరుగా సంప్రదింపులు జరపాలన్న సూచన కూడా చేశారు. ఆదోని మెడికల్ కాలేజీ విషయంలో ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం ఖరారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కాలేజీ నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పీపీపీ విధానం విజయవంతంగా అమలులో ఉందని గుర్తుచేసిన చంద్రబాబు.. ఏపీలో కూడా మెడికల్ కాలేజీలను అదే విధానంలో నిర్మించి, ప్రజలకు భారంలేకుండా మెరుగైన వైద్య విద్య అందిస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకం. ఇందులో రాజీ లేదు. ఆలస్యం లేకుండా ముందుకు వెళ్లాలి అని తేల్చి చెప్పారు సీఎం చంద్రబాబు నాయుడు.. సీఎం వ్యాఖ్యలతో టెండర్ల పక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. వైద్య రంగ విస్తరణలో ప్రభుత్వం దూకుడుగా ముందుకెళ్తుండటంతో.. రాష్ట్రంలో వైద్య విద్యకు కొత్త ఊపు రానుంది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకోవాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## మీ సహాయం అక్కర్లేదు

**చాలా దాటుకుని వచ్చాను**
**శివాజీ కామెంట్స్‌పై అనసూయ కామెంట్స్**

**హైదరాబాద్,డిసెంబర్24(జై భీమ్ న్యూస్) :**

హీరోయిన్‌ల దుస్తులపై శివాజీ వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపింది. దీనిపై సామాజిక మాధ్యమాల వేదికగా కామెంట్లు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో బుధవారం శివాజీ ప్రెస్‌మీట్ పెట్టి, తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తూ, తాను నటి అనసూయను ఏమీ అనలేదని ఆమె అనవసరంగా ఇందులోకి వచ్చారని అన్నారు. దీనిపై అనసూయ స్పందించారు. ఈ మేరకు సోషల్‌మీడియాలో వీడియోను పంచుకున్నారు.'త్వరలోనే మీ రుణం తీర్చుకునే అవకాశం నాకు కూడా రావాలని కోరుకుంటున్నా' అని తనని ఉద్దేశిస్తూ నటుడు శివాజీ చేసిన తాజా వ్యాఖ్యలపై నటి అనసూయ ఘాటుగా స్పందించారు. చాలా సందర్భాల్లో చాలా దాటుకుని వచ్చాను. మీ సపోర్ట్ నాకు అక్కర్లేదు. నన్ను నేను ఎలా రక్షించుకోవాలో నాకు తెలుసని అన్నారు. ఇటీవల నేను ఓ వస్త్ర దుకాణం ఓపెనింగ్‌కు వెళ్లాను. అక్కడ విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాను. ఆయనకు అనిపించింది చెప్పినప్పుడు నాకు అనిపించింది నేను చెప్పా. ఈరోజు ఒక్కరే కూర్చొని. బాధితుడిగా నటిస్తున్నారు. ఆయన వ్యవహారశైలి 'నార్సిసిస్ట్'లా ఉంది. దీన్నే అతి తెలివి అంటారు. ఒక్క మాటలతో చెప్పాలంటే, చేతగానితనంతో మాట్లాడుతున్నారు. అదేమంటే ఫేక్ ఫెమినిస్ట్‌లని మాపై ముద్రవేస్తారు. అసలు ఫెమినిజం అనేది లేదు. ఇక్కడ అందరికీ సమాన హక్కులు ఉండాలి. స్త్రీ, పురుషులు ఉంటేనే ప్రకృతి ముందుకు వెళ్తుంది. ఈ కాలంలో కూడా దుస్తుల గురించి మాట్లాడటం చేతగానితనం. స్వీయ నియంత్రణ లేని వాళ్లు, అభద్రతాభావంతో బతికే వాళ్లు మాత్రమే ఎదుటి వాళ్లపై ఆధిపత్యం చెలాయించాలని చూస్తారు. ఈ రోజు సానుభూతి పోగు చేసుకుని ఒక్కరే మీడియా ముందు కూర్చొన్నారు. పాపం ఆయనకు అదే కావాలి. నేను కూడా హీరోయిన్‌నే. ఒకట్రెండు సినిమాల్లో లీడ్ రోల్‌చేశా. హీరోయిన్లు మంచిగా దుస్తులు వేసుకోవాలని ఆయన చెబుతున్నారు. మీరు ఏం వేసుకోవాలో నేను చెబుతున్నానా? మేము చిన్నపిల్లలం కాదు. మా హక్కులు మాకు తెలుసు. మా ఇష్టానికి మమ్మల్ని బతకనీయండి. నా పేరు ఎత్తలేదు కానీ, అందరినీ ఉద్దేశించి అన్నారు కదా! చాలా మంది హీరోయిన్స్ లాగే నేనూ గ్లామర్‌గా ఉండాలనుకుంటున్నా అని అన్నారు. నన్ను బాగా చూసుకునే భర్త, స్నేహితులు ఉన్నారు. మీలాంటి వాళ్ల సాయం అస్సలు అక్కర్లేదు. ఇప్పుడు నాపై కామెంట్‌లు చేసిన వారితో పాటు ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన పెద్ద మనిషికి కూడా చట్టపరంగా నోటీసులు వస్తాయి' అని అన్నారు. మరోవైపు నటి నిధి అగర్వాల్ కూడా ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. 'బాధితులపై తప్పు నెట్టడాన్నే అతి తెలివి అంటారు' అంటూ పోస్ట్ పెట్టారు.

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్త హత్య

**వీరన్న హత్య కేసులో అసలుగుట్టు రట్టు**

**మహబూబాబాద్,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

జిల్లాలో కేసముద్రం మండలం బోడమంచ్యా తండాలో వీరన్న అనే వ్యక్తి దారుణ హత్యలో అసలు దోషి భార్యే అని తేలింది. ఆమె హత్య చేసినట్లు గుర్తించారు. వీరన్న హత్యకు గురవడం తీవ్ర కలకలం సృష్టించింది. ఈ హత్యలో అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. ప్రియుడితో కలిసి భార్య విజయే భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. భర్తను హత్య చేసి ఆపై ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించారు. అయితే మృతుడి పేరుపై ముందే రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ చేయించారు భార్య విజయ, ఆమె ప్రియుడు ఆర్ఎంపి డాక్టర్ భరత్. ఈ కారణంగానే భర్తను దారుణంగా హత్య చేసినట్లు విచారణలో పోలీసులు తేల్చారు. మరోవైపు వీరన్న హత్యతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మృతుడి బంధువులు గ్రామంలో ఆందోళనకు దిగారు. వీరన్న హత్యకు కారకుడైన ఆర్ఎంపీ వైద్యుడు భరత్‌కు చెందిన రేకుల షెడ్డును ధ్వంసం చేశారు. అంతేకాకుండా ఓ బైక్‌ను కూడా మృతుడి బంధువులు దహనం చేశారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు గ్రామంలోకి చేరుకుని వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తున్న పరిస్థితి. తమకు న్యాయం కావాలంటూ వీరన్న బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## అండర్ గ్రౌండ్ కేబుల్‌పై పిల్

**కొట్టివేసిన హైకోర్టు**

**అమరావతి,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు కోసం ఖరారు అయిన టెండర్ పై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఆ పిల్‌ను విచారించిన హైకోర్టు కొట్టేసింది. నోటిఫికేషన్ జారీ చేసిన ఏడాది తరువాత అందులోని నిబంధనలను సవాల్ చేయడం ఏమిటని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఎల్ 1గా నిలిచిన బీఎస్సార్ సంస్థతో పాటు మొత్తం మూడు సంస్థలు బిడ్డింగ్‌లో పాల్గొన్నాయని ధర్మాసనం గుర్తుచేసింది ఎల్ 1గా నిలిచిన బీఎస్సార్ ఇన్‌ఫ్రాటెక్‌కు టెండర్ కేటాయిస్తే తప్పేముందని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం తరుపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరుపున న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ వాదించారు. నచ్చిన వారిని ఎంపిక చేసుకునే విధంగా టెండర్ నోటిఫికేషన్‌లో నిబంధనలు పెట్టారని పిటిషనర్ తరుపు న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ పేర్కొన్నారు. పిల్ దాఖలు చేసే ముందు పిటిషనర్ కనీసం అధ్యయనం చేయలేదని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. టెండర్ నిబంధనలపై అభ్యంతరం ఉంటే పాల్గొన్న సంస్థలు కోర్టును ఆశ్రయించాలి కాని, అడ్వకేట్ ముసుగులో పిల్ వేయడానికి వీలులేదని దమ్మాలపాటి వాదించారు. దీంతో హైకోర్టు ఆ పిల్‌ను కొట్టేస్తూ తీర్పునిచ్చింది.

## స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్

**పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ**
**స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధనపై సిఎం చంద్రబాబు**

**అమరావతి,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానంలో వేగంగా పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. సుస్థిరాభివృద్ధితో పాటు స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు నిర్దేశించుకోవాల్సిన అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి సీఎస్ విజయానంద్‌తో పాటు జలవనరులు, రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ శాఖల మధ్య మెరుగైన సమన్వయం, తక్కువ వ్యయంతో ఇంధనం, విద్యుత్, రవాణా, నీటి భద్రత అందించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జీరో పావర్టీ, మానవ వనరుల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సాంకేతికత మేళవింపు తదితర అంశాల ఆధారంగా లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశంచేశారు.

## వైకాపా విమర్శలతో ఒరిగేదేమీ లేదు: పార్థసారథి

**అమరావతి,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

వైకాపా తనచుగా చేస్తున్న విమర్శలతో ఎపికి నష్టమే తప్ప లాభం లేదని సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఐదేళ్ల విధ్వంసం నుంచి ఇప్పుడిప్పుడే రాష్ట్రం గాడిలో పడుతోందన్నారు. అసలు పునాదే లేని పరిస్థితుల్లో వైకాపా ఐదేళ్ల విధ్వంసం నుంచి అమరావతిని అభివృద్ధి చేస్తుంటే.. మీరు ఇలా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. ఇకపోతే తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు భాష, యాస, ప్రాసపై పట్టుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం తగదని పార్థసారథి అన్నారు. రాష్ట్రం, పెట్టుబడులపై కేసీఆర్ మాట్లాడిన తీరు బాధాకరమని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయమని, ఈ విషయాన్ని ఆయన పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు. 'ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న పెట్టుబడులపై మీకు ఏమైనా అనుమానాలు ఉంటే, మేం వాటిని పారదర్శకతతో చూపిస్తాం. ఆ పెట్టుబడిదారులు తెలంగాణలో కూడా పెట్టారు.. అది తెలుసుకోండి. హైదరాబాద్ నగరానికి బలమైన పునాది ఉంది. దానిని మీరు అభివృద్ధి చేసి ఉండొచ్చన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

**రాత్రిపూట గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**హైదరాబాద్,డిసెంబర్24(జై భీమ్ న్యూస్) :**

తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. 8 నుంచి 13 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పటాన్ చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు కూడా చలి తగ్గటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అరకు, పాడేరు, చింతపల్లిలో 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం పూట మంచు భారీగా కురుస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి విపరీతంగా ఉన్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులతోపాటు శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత ఈ డిసెంబర్ నెలాఖరు వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్కృష్టపు మాటలు

**రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చలనం లేని సిఎం**
**ఎక్స్ వేదికగా మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్కృష్టపు మాటలు మాట్లాడుతున్నారని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. 'జల హక్కులను కాపాడటం రేవంత్‌రెడ్డికి చేతకాదు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి.. సొంత జిల్లానే దగా చేస్తున్నారు. తెలంగాణ సోయిలేని.. రాష్ట్ర ప్రయోజనాలు రక్షించలేని వ్యక్తి రేవంత్‌రెడ్డి. శాసన సభలో.. జనసభలో ప్రతిచోటా కాంగ్రెస్ జలద్రోహాన్ని ఎండగడతాం. జనం అన్నీ గమనిస్తున్నారు.. సందర్భం వచ్చినప్పుడు తొక్కి నారతీస్తారు' అని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 750 మందికి పైగా రైతులు మరణించినా సీఎం రేవంత్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ విమర్శించారు. పంట కొనే దిక్కులేక కొనుగోలు కేంద్రం వద్దే జమ్మన్న అనే రైతు గుండెపోటుతో కుప్పకూలి మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని కలుకుంట్ల మొక్కజొన్న కేంద్రం వద్ద జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే అని చెప్పారు. నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా కూడా మొక్కజొన్న పంట కొనకుండా కాంగ్రెస్ సర్కారు అన్నదాత నిండు ప్రాణాన్ని బలితీసుకుందన్నారు. ఓ వైపు పెట్టుబడి సాయం అందక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మరోవైపు భారీ వర్షాలతో పంట నష్టపోయినా కూడా కనీసం పరిహారం అందక కౌలు రైతులు సైతం బలవన్మరణాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇంకోవైపు పనికిరాని యాప్‌లతో యూరియా అందక అన్నదాతలు మళ్లీ ఈ సీజన్‌లోనూ అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దేళ్లపాటు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చి.. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిన ఈ పాపం ఊరికే పోదని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న రైతుల కష్టాలు తీర్చేందుకు ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర వీడాలని అన్నారు. ముఖ్యమంత్రి నిర్వాకంతో ఇవాళ గుండె పగిలి మరణించిన జమ్మన్న కుటుంబానికి రూ.25లక్షల పరిహారం అందిచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## కావాలనే తమపై నిందలు మోపారు

**ఆరోపణలపై విచారణలో నిజాలు నిగ్గు తేలుతాయి**
**మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆవేదన**

**అమరావతి,డిసెంబర్24(జై భీమ్ న్యూస్):**

రాజకీయంగా ఎదుర్కోలేకే.. తన కుటుంబం, వ్యక్తిగత సహాయకుడి(పీఏ)పై నింద మోపారని ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఎలాంటి తప్పు చేయకపోయినా తీవ్ర ఆరోపణలు చేశారని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా కొన్ని ఛానళ్లు నా కుటుంబాన్ని అభాసుపాలు చేశాయని మండిపడ్డారు. నెల రోజుల పాటు నన్ను ఎంతో బాధపెట్టారని ఆమె ఆవేదన చెందారు. నన్ను, నా కుమారుడిని బాధపెట్టిన ఎవర్నీ విడిచిపెట్టేది లేదు. ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ చేయాలని సైబర్ క్రైమ్ అధికారులను కోరానని సంధ్యారాణి తెలిపారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) సతీశ్, ఆమె కుమారుడిపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మంగళవారం స్పష్టం చేశారు. వాట్సప్‌లో అసభ్యకర సమాచారం పంపినట్లు ఓ మహిళ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పారు. ఈ నేపథ్యంలో మంత్రి దీనిపై బుధవారం మాట్లాడారు. నిజాలు తెలుసుకోకుండా బురదజల్లడం సరికాదన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న తమను టార్గెట్ చేయడం దారుణమని అన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# హీరోయిన్లపై శివాజీ వ్యాఖ్యలు, నిధి అగర్వాల్ పట్ల ఫ్యాన్స్ ప్రవర్తన

**'మా'కు నందిని రెడ్డి, మంచు లక్ష్మి ఫిర్యాదు**

సినీ నటుడు శివాజీ హీరోయిన్లపై చేసిన వ్యాఖ్యలు, లులు మాల్‌లో నటి నిధి అగర్వాల్ పట్ల అభిమానుల ప్రవర్తనపై 'వాయిస్ ఆఫ్ వుమెన్' పేరుతో పలువురు మహిళా సినీ ప్రముఖులు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణుకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నందిని రెడ్డి, సుప్రియ యార్లగడ్డ, స్వప్నదత్, మంచు లక్ష్మి, ఝాన్సీ తదితరులు 'మా' అధ్యక్షుడికి ఫిర్యాదు చేస్తూ లేఖ రాశారు. దండోరా సినిమా ప్రమోషన్ ప్రెస్‌మీట్‌లో శివాజీ చేసిన వ్యాఖ్యలపై తాము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నామని వాయిస్ ఆఫ్ వుమెన్ ఆ లేఖలో పేర్కొంది. శివాజీ తన ప్రసంగంలో మహిళల గురించి అవమానకరంగా మాట్లాడారని తెలిపింది. ఇలాంటి వ్యాఖ్యలు అనుచితం మాత్రమే కాదని, తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. చిత్ర పరిశ్రమ నుంచి ప్రయోజనం పొందే, ప్రభావితం చేసే వ్యక్తులు మాట్లాడే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. శివాజీ ఉపయోగించిన పదాలు అభ్యంతరకరంగా ఉన్నాయని, ఇది శిక్షార్హమైన నేరమని పేర్కొంది. స్త్రీల వ్యక్తిగత విషయాలపై మాట్లాడటం దారుణమని తెలిపింది. తాను చేసిన వ్యాఖ్యలకు గాను శివాజీ బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని వాయిస్ ఆఫ్ వుమెన్ డిమాండ్ చేసింది. లేకుంటే చట్టపరంగా ముందుకు



వెళతామని హెచ్చరించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు చిత్ర పరిశ్రమ నిశ్శబ్దంగా ఉండటం సరికాదని పేర్కొంది. అటు, లులు మాల్‌లో నటి నిధి అగర్వాల్ పట్ల అభిమానుల ప్రవర్తనపై కూడా వాయిస్ ఆఫ్ వుమెన్ తీవ్రంగా స్పందించింది. ఈవెంట్‌లో పాల్గొనడానికి వచ్చిన నిధిని అసభ్యంగా తాకడం క్షమించరాని నేరమని పేర్కొంది. మహిళలపై ఇలాంటి ఘటనలు జరుగుతుంటే పోలీసులు నైతిక బాధ్యత వహించి చర్యలు తీసుకోవాలని కోరింది. మహిళల భద్రత, గౌరవానికి భంగం కలిగినప్పుడు నిశ్శబ్దంగా ఉంటే ఎలా అని ప్రశ్నించింది.



# వేణు స్వామికి నటి ప్రగతి కౌంటర్

**కఠిన సాధన, నిరంతర కృషి వల్లే తాను గెలిచానన్న ప్రగతి**

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి ప్రగతి... క్రీడారంగంలో కూడా సత్తా చాటుతున్నారు. తాజాగా టర్కీలో జరిగిన ఏషియన్ ఛాంపియన్‌షిప్ పవర్‌లిఫ్టింగ్ టోర్నమెంట్‌లో తానేంటో నిరూపించుకున్నారు. ఈ పోటీల్లో ఆమె ఒక బంగారు, మూడు రజత పతకాలు గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచారు. నటనలోనే కాకుండా, క్రీడల్లోనూ తన ప్రతిభను చాటుతూ... ఏదైనా సాధించడానికి వయసు అడ్డంకి కాదని నిరూపించారు. ఈ ఘన విజయం తర్వాత, ప్రగతి చుట్టూ ఓ వివాదం చోటుచేసుకుంది. ప్రగతి సాధించిన మెడల్స్ వెనుక తన పూజల ప్రభావం ఉందంటూ జ్యోతిష్యుడు వేణుస్వామి వ్యాఖ్యానించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అయితే, వ్యాఖ్యలకు ప్రగతి గట్టిగా కౌంటర్ ఇచ్చారు. పూజల వల్లే తాను విజయం సాధించానని వేణుస్వామి చెప్పడం సరికాదని ప్రగతి అన్నారు. కఠిన సాధన, నిరంతర కృషి వల్లే తాను ఈ విజయాన్ని సాధించగలిగానని చెప్పారు. వేణుస్వామి వద్ద రెండున్నరేళ్ల క్రితం తాను పూజలు చేయించుకున్న విషయం నిజమేనని... అయితే, తాను మానసికంగా కష్టమైన దశలో ఉన్నప్పుడు ఆ పూజలు చేయించుకున్నానని తెలిపారు. తన స్నేహితుల సూచనతోనే తాను ఆయన వద్దకు వెళ్లానని... టైమ్ బాగోలేనప్పుడు ఇలాంటి వాటిని నమ్మడం సహజమేనని చెప్పారు. వేణుస్వామి పూజల వల్ల సినీ రంగంలో కానీ, క్రీడా రంగంలో కానీ తనకు ఎలాంటి ప్రగతి కనిపించలేదని ప్రగతి స్పష్టం చేశారు. ఎప్పుడో జరిగిన పూజలకు, ఇప్పుడు తాను సాధించిన విజయానికి ముడిపెడుతూ... తన విజయానికి ఆ పూజలే కారణమన్నట్టుగా చెప్పుకోవడం కరెక్ట్ కాదని అన్నారు. తన విజయాన్ని ఇతరుల ఖాతాలో వేసుకోవడాన్ని వారి సంస్కారానికే వదిలేస్తున్నానని చెప్పారు.

# రెబల్ రష్మిక.. 'మైసా' గ్లింప్స్‌తో దుమ్మురేపిన ముద్దుగుమ్మ




'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో సింపుల్ యువతిగా మెప్పించిన రష్మిక మందన్న, ఇప్పుడు పూర్తిగా భిన్నమైన అవతారంతో ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తోంది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మైసా' నుంచి విడుదలైన యాక్షన్ గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. నూతన దర్శకుడు రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో రష్మిక తొలిసారి ఫెరోషియస్ రెబల్ పాత్రలో కనిపిస్తోంది. గ్లింప్స్‌లో రష్మిక లుక్‌నే కాదు, ఆమె బాడీ లాంగ్వేజ్, కళ్లలో కనిపించే ఆగ్రహం ప్రేక్షకులను షాక్‌కు గురిచేస్తోంది. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్‌తో గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ బాగుంది. ఇప్పటివరకు రొమాంటిక్, కమర్షియల్ పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న రష్మిక, ఈసారి పూర్తిగా యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. 'మైసా' అంటే 'అమ్మ' అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంలో సాగే ఈ కథ, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి పోరాటాన్ని చూపించనుందని సమాచారం. స్వేచ్ఛ, బాధ, ప్రతీకారం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్నారు. జేక్స్ బిజోయ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రతి సన్నివేశాన్ని హైలైట్ చేసింది. అన్ ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై అజయ్, అనిల్ సయ్యపురెడ్డి భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'పుష్ప 2'లో విలన్‌గా మెప్పించిన తారక్ పొన్నప్ప ఇందులో కీలక పాత్రలో కనిపించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో పలు భాషల్లో విడుదలకు సిద్ధమవుతున్న 'మైసా', రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ చిత్రంగా నిలవనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.





# ఆయన ఉద్దేశం వేరు..

**శివాజీ వ్యాఖ్యలపై కరాటే కల్యాణి షాకింగ్ కామెంట్స్!**

హీరోయిన్లు వేసుకునే దుస్తులపై సినీనటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదంగా మారిన నేపథ్యంలో ఈ అంశంపై సినీనటి కరాటే కల్యాణి స్పందించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, శివాజీ వ్యాఖ్యలను సమర్థిస్తూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కొత్త చర్చకు దారితీశాయి. శివాజీ మాటల తీరు తప్పుగా అనిపించవచ్చని అంగీకరిస్తూనే, ఆయన ఉద్దేశాన్ని మాత్రం తప్పుగా అర్థం చేసుకుంటున్నారని కరాటే కల్యాణి అభిప్రాయపడ్డారు. "నేను శివాజీని సమర్థిస్తాను. భారతదేశంలో స్త్రీలకు ఎంతో ఔన్నత్యం ఉంది. కట్టు, బొట్టు మన సంస్కృతి. భారతీయ మహిళ అంటే ప్రపంచం మొత్తం గౌరవంగా చూస్తుంది. శివాజీ చెప్పిన విధానంలో కొంత తేడా ఉండొచ్చు కానీ ఆయన భావన మాత్రం తప్పు కాదు" అని ఆమె వ్యాఖ్యానించారు. శివాజీ మాట్లాడిన ఒకే ఒక్క మాటను తీసుకుని పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక గతంలో పాటల్లో వాడిన పదాల అంశాన్ని ప్రస్తావిస్తూ, "చికిరి చికిరి పాటలో కూడా ఇలాంటి పదాలే వాడారు. అప్పుడు వాటిపై ఎందుకు ఎవరూ స్పందించలేదు? చిన్మయి ఎందుకు అప్పుడే ప్రశ్నించలేదు?" అంటూ ఆమె నిలదీశారు. డ్రెస్సింగ్ విషయంలో మరింత ఘాటుగా స్పందించిన కరాటే కల్యాణి, అనసూయ తన కుమారుడి ఒడుగు కార్యక్రమంలో సంప్రదాయ పట్టు చీర కట్టుకోవడాన్ని ఉదాహరణగా చూపించారు. "అవసరమైనప్పుడు సంప్రదాయాలను గుర్తు చేసుకుంటారు. అంటే సంప్రదాయం విలువ వారికి తెలుసు" అని వ్యాఖ్యానించారు. ఇండస్ట్రీలో ఎదిగినవారు సమాజానికి రోల్ మోడల్‌గా ఉండాలని, అర్ధనగ్న ప్రదర్శనలు చేయకుండానే చీరలు కట్టుకుని అందంగా కనిపించవచ్చని చెప్పారు. ఇటీవల హీరోయిన్ నిధి అగర్వాల్ దుస్తులపై తాను చేసిన పోస్టును ప్రస్తావిస్తూ, సమాజంలో వస్తున్న మార్పులు, యువతలో పెరుగుతున్న అలవాట్లపై ఆందోళన వ్యక్తం చేశారు. కరాటే కల్యాణి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, సంప్రదాయం-వ్యక్తిగత స్వేచ్ఛ అంశంపై మరోసారి చర్చకు తెరలేపాయి.





# ఢిల్లీలో మెగా హంగామా..

**'పెద్ది' షూటింగ్ లో రామ్ చరణ్!**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'పెద్ది' షూటింగ్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా మూవీపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు ప్రేక్షకుల్లో విపరీతమైన హైప్‌ను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా టీజర్‌లోని క్రికెట్ షాట్, 'చికిరి చికిరి' పాటలోని స్టెప్పులు జనాలను బాగా ఆకట్టుకున్నాయి. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌తో పాటు పలువురు బాలీవుడ్ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ బర్త్‌డే కానుకగా సినిమా విడుదలకు సిద్ధమవుతుండటంతో, చిత్ర యూనిట్ షూటింగ్‌ను వేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ప్రస్తుతం 'పెద్ది' షూటింగ్ ఢిల్లీలో జరుగుతోంది. ఈ షెడ్యూల్ కోసం చిత్రబృందం రాజధానిలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం, ఏపీ భవన్, పార్లమెంట్ పరిసరాలు, ఇండియా గేట్ వంటి ప్రముఖ ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అంతేగాక ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం అండ్ లైబ్రరీతో పాటు ప్రధాని కార్యాలయ పరిధిలోనూ షూటింగ్ జరుగనుందన్న సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్ ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం, లైబ్రరీని సందర్శించి అధికారులతో భేటీ అయిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'ఆర్ఆర్ఆర్' తర్వాత ఉత్తరాదిలో చరణ్‌కు ఏర్పడిన భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఇప్పుడు ఢిల్లీలో స్పష్టంగా కనిపిస్తోంది. షూటింగ్ ప్రాంతాలకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండగా, అక్కడి పోలీస్ సిబ్బంది కూడా చరణ్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించడం విశేషం. ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక లొకేషన్లలో షూటింగ్ జరగడం చూస్తే, దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను ఎంతో ప్రత్యేకంగా రూపొందిస్తున్నారని అభిమానులు భావిస్తున్నారు. మొత్తంగా 'పెద్ది' రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందన్న అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.